# దుర్గి మండలం సోషల్ మీడియా సెక్రటరీగా షేక్ సైదా నియమికం

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 3**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దుర్గి మండలం సెక్రటరీగా షేక్ సైదా ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. షేక్. సైదా మొదటి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియశిలక సభ్యునిగా పనిచేస్తూ మాచర్ల నియోజకవర్గంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మంచి పేరుని సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి గారి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గం లోని దుర్గి మండలం సోషల్ మీడియా సెక్రటరీగా నియమించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరింత ఎక్కువగా పని చేస్తానని తెలియజేశారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# గ్రానైట్ బండల కింద నలిగిన
# వలస కార్మికుల బతుకులు



- బల్లికురవ సమీపంలోని సత్య కృష్ణ గ్రానైట్ లో ఘోర ప్రమాదం
- ఆరుగురు మృతి, 8 మంది క్షతగాత్రులు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- మృతిచెందిన వారు ఒడిశా వాసులుగా గుర్తింపు
- నిబంధనలు పాటించకనే ప్రమాదానికి కారణమా!
- సహాయక చర్యలు చేపట్టిన పోలీసు యంత్రాంగం
- దుర్ఘటన పై స్పందించిన సిఎం, మంత్రులు రవికుమార్, పార్థసారధి, రాం ప్రసాద్ రెడ్డి
- ప్రమాద ఘటన పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడిన సిఎం
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి











**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు/ రిపోర్టర్ బల్లికురవ పెన్ పవర్,ఆగస్టు 03**

పొట్ట చేత పట్టి వందల కిలోమీటర్ల దూరం నుండి కుటుంబ సభ్యులకు దూరంగా పరాయి రాష్ట్రం నుంచి వచ్చిన వారంతా ఒడిశా నుంచి వచ్చిన వలసజీవులు. ఓ గ్రానైట్ క్వారీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం అయిన కూడా విశ్రాంతి లేకుండా పనికోసం వచ్చారు. వారికి పనితోనే కాలక్షేపం ఏమో! పనికి వెళ్లిన కార్మికులకు అదే చివరి రోజు అవుతుందని కలలో కూడా ఊహించి ఉండరు. క్వారీలోని బండరాళ్ల రూపంలో వలసజీవుల బ్రతుకులను చిదిమేసింది. ఒకరు కాదు, ఇద్దరు కాదు. ఏకంగా ఆరుగురిని బలితీసుకుంది. ఈ సంఖ్య ఇంకా పెరగవచ్చు కూడా. ఇంతంటి పెను విషాదకరమైన,దురదృష్టకరమైన సంఘటన బాపట్ల జిల్లా బల్లికురవ మండలం పరిధిలోని ఓ క్వారీలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. అందిన ప్రాథమిక సమాచారం మేరకు..

**బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలో సత్య కృష్ణ ...**

గ్రానైట్? క్వారీలో ఆదివారం మధ్యాహ్నం దుర్ఘటన జరిగింది. క్వారీ అంచు విరిగిపడి అందులో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన కార్మికులు నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు చనిపోయారు. ప్రమాద జరిగిన సమయంలో 16 మందికి గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్నట్లు సమాచారం. వీరంతా రోజూమాదిరి ఉదయం పనిలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. బండరాళ్లను పగులగొట్టే పనిలో ఉన్నారు. ఇంతలో ఓ పెద్దరాయి ప్రమాదవశాత్తూ జారిపడినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ప్రమాదంలో ఆరుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు తీవ్రంగా గాయపడగా, వారిని ఒంగోలు, అద్దంకి ఆస్పత్రికి తరలించారు. ఇంకా రాళ్ల కింద పడిన వారిని వెలికి తీసే పనిలో పోలీసు యంత్రాంగం నిమగ్నమయ్యారు. మృతుల వివరాలతో పాటు ప్రమాదానికి గల కారణాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉంది.

**నిబంధనలకు తిలోదకాలు..**

గ్రానైట్ పరిశ్రమలలో నిబంధనలు పాటించకనే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అందులో పనిచేసే కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలోనూ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదం ఉందని తెలిసినా కూడా కార్మికులతో పని చేయించడం ఏమిటి అని సర్వత్రా ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. వలసజీవుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజా సంఘాలు,కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘోర ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, పాలకులకు పట్టదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రమాద బాధిత కుటుంబాలకు పరిహారం అందించి, వారిని ఆదుకోవాలని కార్మిక, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

**ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి...**

బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలో గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటనపై పూర్తి విచారణ జరపాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ప్రమాదంపై స్పందించిన మంత్రులు...**

గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాద ఘటనపై రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని వైద్యులను సూచించారు. క్వారీలో జరిగిన ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ చేసి ప్రమాద కారకుల పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ గ్రానైట్ క్వారీలో జరిగిన ఘోర ప్రమాద ఘటనను తెలుసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఘటన స్థలాన్ని పరిశీలించారు. కూలీలపై బండ రాయి పడి నలుగురు కూలీలు ప్రమాద స్థలంలోనే మృతి చెందినట్లు, ఇరువురు కూలీలు ఆసుపత్రి లో వైద్యం పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో 9 మంది కూలీలు ఉన్నారని ప్రాథమిక సమాచారంగా ఆయన చెప్పారు. మృతులు దండ బడత్య, దలాయ్, బనకుల చెప్రూ, భాస్కర్, సంతోష్ గౌడ్, ముస్సాజనగా లుగా గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు.

# వేటపాలెంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న గాడిదల సంహారం



**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 03**

బహిరంగంగా గాడిద మాంసం అమ్మకాలు పట్టించుకోని అధికార యంత్రాంగం మండల పరిధిలోని పలు గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా గాడిద మాంసం అమ్మకాలు గతంలో జరుగుతూ ఉండేవి. ప్రస్తుతం మాత్రం విచ్చలవిడిగా బహిరంగంగానే ఈ ప్రక్రియ కొనసాగుతుంది ఇందుకు ఉదాహరణ చిత్రాల్లో మీరు చూస్తున్న దృశ్యాలు 216 జాతీయ రహదారికి ఆనుకొని పొట్టి సుబ్బయ్య పాలెం వెళ్లారు గాడిద మాంసం బహిరంగంగానే విక్రయిస్తున్నారు కట్టడి చేయాల్సిన ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోకపోవడం కడు శోచనీయం అపోహలు: గాడిద మాంసం తింటే లైంగిక శక్తి పెరుగుతుందని, శారీరక బలం వస్తుందని, వెన్నునొప్పి, ఆస్తమా వంటివి నయమవుతాయని కొంతమంది నమ్ముతున్నారు. అయితే, ఈ వాదనలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. వైద్య నిపుణులు ఈ అపోహలను తోసిపుచ్చారు. చట్టవిరుద్ధం: భారతదేశంలో గాడిద మాంసం అమ్మడం, తినడం చట్టవిరుద్ధం. గాడిదలను వధించడం, వాటి మాంసాన్ని అమ్మడం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006, ఐపీసీ సెక్షన్ 429 ప్రకారం నేరం. దీనికి ఐదేళ్ల వరకు జైలు శిక్ష జరిమానా విధించవచ్చు. నిఘా దాడులు శూన్యం జంతు సంరక్షణ కార్యకర్తల ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు తరచుగా గాడిద మాంసం విక్రయాలపై దాడులు చేస్తున్నారు. ఈ దాడుల్లో మాంసాన్ని స్వాధీనం చేసుకోవడం, నిందితులను అరెస్టు చేయడం వంటివి నామమాత్రం గానే జరుగుతున్నాయి. గాడిదల సంఖ్య తగ్గుదల: గాడిద మాంసం కోసం వాటిని విపరీతంగా చంపడం వల్ల దేశంలో గాడిదల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. 2012లో దేశంలో 0.32 మిలియన్లు ఉన్న గాడిదల సంఖ్య 2025 నాటికి 0.12 మిలియన్లకు పడిపోయిందని లైవ్ స్టాక్ సెన్సస్ నివేదికలు చెబుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు కలుగజేసుకొని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.



# వైద్యం ఇప్పుడు వ్యాపారమా
# ప్రజల ఆవేదన




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 3**

పల్నాడు జిల్లా కేంద్రం అయినా నరసరావుపేట లో వైద్యం ఇపుడు వ్యాపారంగా మారిపోయింది. ఒక్కరోజు సాధారణ జలుబు లేదా జ్వరం వచ్చినా, ప్రజలు హాస్పిటల్ బాట పడటమే భయంగా మారింది. వైద్యం - ఇది ఒక సేవగా కాకుండా వ్యాపారంగా మారిపోయింది అనే వాస్తవాన్ని నరసరావుపేట ప్రజలు బాధతో అంటున్నారు. వైద్య విద్యకు లక్షలు ఖర్చు పెట్టి చదివిన కొంతమంది డాక్టర్లు, ఇప్పుడు ప్రజల ప్రాణాలను రక్కసిగా చూస్తూ, కోట్ల రూపాయల సంపాదన దిశగా పరితపిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ పేరుతో ఓ చిన్న రోగాన్ని కూడా పెద్ద సమస్యగా చెప్పి, ఇన్సూరెన్స్ ఉందా? ఆరోగ్యశ్రీ ఉందా? అనే ప్రశ్నలతో మొదలు పెడుతున్నారు. జనానికి ఏం జబ్బు వచ్చిందో కంటే ముందు, వాళ్ల వద్ద డబ్బు ఉందా లేదా అనే విషయంలో ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ప్రయోజనాలు ప్రజలకు చేరకముందే, ప్రైవేటు హాస్పిటళ్లు అది సరిపోదని, ఆరోగ్యశ్రీ డబ్బులు ఆలస్యం అవుతాయని అదనంగా వేల రూపాయల వసూలు చేస్తుండటం శోచనీయం. ఒకప్పుడు వందలతో జరిగే చికిత్సలు ఇప్పుడు లక్షలు ఖర్చు పెట్టినా పూర్తిగా వైద్యం జరగదు అన్నది దారుణ వాస్తవం. ప్రస్తుతం సాధారణ ప్రసవం (నార్మల్ డెలివరీ) కూడా అరుదైపోయింది. చిన్న చిన్న వైద్య అవసరాలకు పెద్ద పరీక్షలు, స్కాన్లు, అడ్మిషన్లు - ఇవన్నీ సామాన్యుడి పై భారంగా మారాయి. నెలకు ఐదు వేలు పది వేలు సంపాదించే వ్యక్తి కుటుంబానికి వైద్య ఖర్చులు భరించలేని స్థాయికి చేరాయి. ఇది వైద్యం కాదు - వ్యాపారం. అని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు ఇదేం జరుగుతుందో తెలుసుకునే సమయం వచ్చిందీ అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైద్యం ఒక్కొక్కరికి అందుబాటులో ఉండాలి, అందరి హక్కుగా ఉండాలి. ప్రస్తుత పరిస్థితిని మానవతా దృష్టితో పరిగణించి ప్రభుత్వాలు, వైద్య సంస్థలు స్పందించాలని నరసరావుపేట ప్రజలు గళమెత్తుతున్నారు. ఎప్పటికయినా అధికారులు స్పందించి హాస్పిటల్ పై నిగా ఉంచి తగిన చర్యలు తుసుకోవలసినదిగా సామాన్య ప్రజలు ప్రజా ప్రతినిధిలను, అధికారులను కోరుతున్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన విజయవంతం చేయండి... చెరుకూరి తిరుపతిరావు



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.03**

అరండల్ పేట లోని యోగిభవన్ లో జరిగిన పత్రిక విలేఖరుల సమావేశమునకు బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి విచ్చేసారు. బీజేపి జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు కామెంట్స్ బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి పివిఎన్ మాధవ్ గుంటూరు జిల్లా పర్యటనకు విచ్చేయుచున్నారు. ఐదో తేదీ ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్. 5వ తేదీన జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు చిల్లీస్ రెస్టారెంట్ వద్ద నుండి శ్రీ కన్వెన్షన్ వరకు శోభాయాత్ర జరుగుతుంది. శ్రీ కన్వెన్షన్ నందు విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుంది. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొననున్నారు. ఉదయం చాయ్ పే చర్చా కార్యక్రమం జరుగుతుంది. రాష్ట్రంలో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ సహకరిస్తున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న కూటమి నేతలకు ధన్యవాదాలు. బిజెపి జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి కామెంట్స్... జిల్లా బీజేపీ కార్యకర్తలతో విస్తృతస్తాయి సమావేశం జరుగుతుంది. జిల్లా స్థాయి సమస్యలపై సమీక్షా సమావేశం జరుగుతుంది. హిందూ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర అర్చక జేఏసీ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొంటారు. ఈవిలేఖరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్సులు బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాసరావు, కార్యదర్శి నారాయణరెడ్డి సీనియర్ నాయకులు వైవి సుబ్బారావు, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 3**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం రాత్రి పట్టణంలోని సాయి నగర్లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ముందుగా అక్కడ వున్నా వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పథకాలకు సంబంధించిన బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు, టిడిపి కార్యకర్తలు, బిజెపి సమాన్వయకర్త రంగశెట్టి రామకృష్ణ, గట్టుపల్లి సత్యనారాయణ, కొట్ట కిరణ్ కుమార్, క్రాంతి, అంకమ్మ చౌదరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రారంభం కానున్న స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాలు

## అవనిగడ్డ విజయవాడలో జయంతి ఉత్సవాల ప్రారంభ సభ ఏర్పాటు

## అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం












**మచిలీపట్నం (పెన్ పవర్) ఆగష్టు 03:**

స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు జయంతి ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి ఈ జయంతి ఉత్సవాల ఏర్పాట్లు అవనిగడ్డ విజయవాడలో వేగంగా జరుగుతున్నాయి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ యువ నాయకులు మండలి రాజా పర్యవేక్షణలో ఈ ఉత్సవ ఏర్పాటు జరుగుతుండగా పెద్ద ఎత్తున నిర్వహించడానికి అన్ని విధాల సన్నాహాలు జరుగుతున్నాయి ముందుగా అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఈనెల నాలుగో తేదీ ఉదయం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు అదే రోజు మండలి వెంకటకృష్ణారావు జయంతి ఉత్సవాలలో భాగంగా అవనిగడ్డ వంతెన సెంటర్లో గల మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించనున్నారు అనంతరం సాయంత్రం విజయవాడలో మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జయంతి ఉత్సవాల ప్రారంభ సభ నిర్వహించనుండగా ఈ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొనున్నారు మంత్రులు శాసనసభ్యులు ప్రముఖులు తదితరులు ఈ సభకు హాజరు కానుండగా అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి ఈ ఉత్సవాలు సంవత్సరం పాటు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతుండగా ఇక్కడే కాకుండా దేశ విదేశాలలో కూడా మండలి వెంకటకృష్ణారావు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది దివిసీమ అంటే ముందుగా గుర్తు వచ్చేది మండలి కుటుంబం అని ఎవరైనా చెప్పక తప్పదు ఆనాడు మండలి వెంకటకృష్ణారావు మంత్రిగా దివిసీమ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు ఆయన పులిగడ్డ నుండి దివి ప్రాంతాలకు సాగు త్రాగునీరు అందించేందుకు కాలువ ఏర్పాటుకు ఎంతగానో కృషిచేసి అన్ని ప్రాంతాలకు సాగు త్రాగునీరు అందించేందుకుకృషి చేశారు అంతేకాకుండా అవనిగడ్డలో డిపో ఏర్పాటుకు ఇతర శాఖల కార్యాలయాలు ఏర్పాటుకు ఆయన చేసిన కృషి 1977 నవంబర్ 19న సంభవించిన దివిసీమ ఉప్పెన దివిసీమను తుడిచిపెట్టుకుపోయింది అప్పుడు దివిస్యమ అతలాకుతలం అవడమే కాకుండా చెదిరిపోయింది గ్రామ గ్రామాలే తుడుచుకుపెట్టుకుపోయాయి వచ్చిన పెను ఉప్పెనకు పెద్ద ఎత్తున మరణాలు సంభవించడంతో శవాల దిబ్బగా మారింది ఆ సమయంలో ఆనాటి మంత్రి మండలి వెంకటకృష్ణారావు దివిసీమకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారు దేశ విదేశాలలో ఉన్న స్వచ్ఛంద సంస్థలను రప్పించి సేవా కార్యక్రమాలు నిర్వహించే విధముగా ఆయన ఎంతగానో కృషి చేశారు ఆయన కృషి ఫలితముగానే చెదిరిపోయిన దివిసీమ అతి కొద్ది కాలంలోనే పునరుద్ధరించబడింది అంతేకాకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి దివి ప్రజల అభిమానాలను పొందారు తర్వాత ప్రజల మధ్యకు వచ్చిన స్వర్గీయమండలి వెంకటకృష్ణారావు తనయుడు మండలి బుద్ధ ప్రసాద్ తండ్రి బాటలో ప్రయాణిస్తూ దివిసీమలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు శాసనసభ్యులుగా మంత్రిగా దివిసీమలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పులిగడ్డ పెనుమూడి వారిది ఏర్పాటుకు అయిన ఎంతగానో కృషి చేశారు శాసనసభ్యులుగా మంత్రిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా వెళ్లిన వారిని చిరునవ్వుతో పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం ఆయనకి చాటి తరువాత మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు యువ నాయకులు మండలి రాజా తండ్రితో పాటు తాను కూడా ప్రజాసేవకు నేను సైతం అంటూ ముందుకు వచ్చి ప్రజా అభిమానాలు పొందుతున్నారు వెళ్లిన వారిని పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే స్పందించే గొప్ప మనసున్న మారాజుగా దివి ప్రజలు తెలుపుతున్నారు ఎలా మండలి కుటుంబం దివిసీమ అభివృద్ధికి నేను సైతం అంటూ ముందుకు సాగుతూ దివి ప్రజల అభిమానాలను పొందుతూ దివిసీమ కీర్తిని దేశ విదేశాలకు వ్యాప్తి చెందేలా కృషి చేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో జరిగే మండలి వెంకటకృష్ణారావు జయంతి కార్యక్రమాలు ఒక సంవత్సరం పాటు నిర్వహించినందుకు కార్యక్రమాలు రూపొందించడం ఆ కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు అందరూ కృషి చేయడం విశేషం.

## భవన నిర్మాణ ప్లాన్ తీసుకోకుండా లేదా ప్లాన్ కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు - కమిషనర్ పులి శ్రీనివాసులు







**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 03**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార నిర్మాణాలను నోటీసులు ఇచ్చి కూల్చి వేయాలని, నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ లేకుండా, నిబంధనలు పాటించకుండా జరుగుతున్న నిర్మాణాలను ఉపేక్షించబోమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆదివారం అరండల్ పేట, గుంటూరువారి తోట ప్రాంతాల్లో అనధికార కట్టడాలు, బ్రాడీపేట, పట్టాభిపురం మెయిన్ రోడ్, జేకేసి కాలేజి రోడ్ ప్రాంతాల్లో రోడ్, డ్రైన్ ఆక్రమణలపై తీసుకోవాల్సిన చర్యలపై పట్టణ ప్రణాళికాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జిఎంసి నుండి నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ తీసుకోకుండా లేదా ప్లాన్ కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే పట్టణ ప్రణాళిక అధికారులు సదరు నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి, చట్ట ప్రకారం కూల్చి వేయాలన్నారు. అరండల్ పేట, గుంటూరువారి తోట ప్రాంతాల్లో అనధికార కట్టడాలను గమనించి పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ ప్లాన్ మంజూరుకు అనేక నిబంధనలను సరళతరం చేసినప్పటికీ ప్లాన్ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సచివాలయం పరిధిలో అనధికార, అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే పర్యవేక్షణ చేయాల్సిన సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, అధికారులు ఏమి చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేసి, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శంకర్ విలాస్ వంతెన పనులు దృష్ట్యా ఈ నెల 9 నుండి ప్రస్తుతం ఉన్న వంతెన కూల్చివేత పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ట్రాఫిక్ ప్రత్యామ్నాయంగా ఉన్న రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆక్రమణల తొలగింపు వాహనాలు రాత్రి సమయాల్లో కూడా వార్డ్ ల వారీగా మెయిన్ రోడ్లపై పర్యటించి, ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముందస్తు జన్మదిన వేడుకలు ఏర్పాటు చేసిన అభిమానులు





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 03**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముందస్తు జన్మదిన వేడుకలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో టీడీపీ నాయకులు సయ్యద్ చాంద్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తొలుత పార్టీ నేతలు, అభిమానులు పాల్గొని కేక్ కటింగ్ చేసి ఎమ్మెల్యేకి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆలోచనలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలకే ప్రాధాన్యతనిస్తూ, ప్రజల కోసం ప్రయోజనకరంగా ఉండే కార్యక్రమాల ద్వారానే పుట్టినరోజును జరుపుకోవాలన్న ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరాన్ని నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి ప్రారంభించారు. దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని మానవతా విలువలను చాటిచెప్పారు. ఈ సందర్భంగా సింహాద్రి కనకాచారి, సయ్యద్ చాంద్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గళ్ళా మాధవి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, జాబ్ మేళాలు నిర్వహించి వందలాది మందికి జాబులు ఇవ్వటం, పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, రహదారుల విస్తరణ, తాగునీటి సమస్యల పరిష్కారం, ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు, మహిళల సాధికారత కోసం గళ్ళా మాధవి ప్రత్యేకంగా కృషి చేశారు. ప్రజల సమస్యలపై వేగంగా స్పందిస్తూ, పాలనలో పారదర్శకతకు కట్టుబడి పనిచేస్తూ గుంటూరు పశ్చిమ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ప్రజాసేవ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధతకు ఇది చక్కటి ఉదాహరణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల హరి, పరుచూరి సంజీవ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ రీఫిల్లింగ్ .. కిల్లింగ్

### జనవాసాలు, రద్దీ ప్రదేశాల్లో యదేచ్ఛగా గ్యాస్ రీఫిల్లింగ్

### పట్టణంలో అక్రమంగా కొనసాగుతున్న రీ ఫిల్లింగ్ దందా



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 03**

చిలకలూరిపేట: చుట్టూ జనవాసాలు. చూట్టు పెద్ద పెద్ద దుకాణాలు. ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రదేశాలు. ఇటువంటి ప్రదేశాల్లో డబ్బుల కోసం నిబంధనలను తుంగలో తొక్కి ప్రమాదకరమైన వ్యవహారాలకు తెరతీస్తున్నారు కొంతమంది ప్రబుద్ధులు. చిన్న పాటి ప్రమాదం జరిగినా నష్టం తీవ్ర స్థాయి ఉంటుందని తెలిసినా పట్టించకోకుండా వ్యవహరించటం వారి నిర్లక్ష్యానికి పరాకాష్టాగా చెప్పవచ్చు. గ్యాస్ వినియోగంలో కూడా ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండడం కూడా ఎంతో ముఖ్యం. కానీ, కొందరు మాత్రం గ్యాస్ విషయంలో ఏ మాత్రం భయం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ దందా చేస్తూ కావల్సినోడికి కావాల్సినంత సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతి లేకుండా ఇలా అక్రమంగా రీఫిల్లింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్న విషయాన్ని కూడా తేలిగ్గా తీసుకుంటున్నారు.

**జనవాసాలు, రద్దీ ప్రదేశాల్లో యదేచ్ఛగా గ్యాస్ రీఫిల్లింగ్**

చిలకలూరిపేట పట్టణంలోని గ్యాస్ ఫిల్లింగ్ అత్యంత ప్రమాదకరమైన వ్యవహారంగా మారింది. గత కొన్ని సంవత్సరాల కిందట తహశీల్దార్ వెనుక ఒకటి రెండు దుకాణాల్లో గ్యాస్ ఫిల్లింగ్ రహస్యం నిర్వహించేవారు. అధికారులను మేనేజ్ చేసుకొని తమ వ్యవహారాన్ని కొనసాగించేవారు. అయితే పట్టణం విస్తరించం, వివిధ అవసరాల రిత్యా ఈ ప్రాంతాలకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఉపాధి కోసం వచ్చి స్థిర నివాసాలు ఏర్పచుకోవడంతో వారి అవసరాల రిత్యా అనధికారికంగాగ్యాస్ ఫిల్లింగ్ చేసే దుకాణాలు పెరిగి పోయాయి. గ్యాస్ స్టౌవులు,లైట్లు చిన్న సిలిండర్‌లకు మరమ్మతులు చేస్తున్నామని చెప్పి దర్జాగా దుకాణాల్లోనే గ్యాస్ రీ ఫిల్లింగ్ చేస్తున్నారు. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగితే వెంటనే ఆర్పేందుకు కావాల్సిన స్ప్రేలు, సౌకర్యాలు అందుబాటులో కూడా ఉండవు. ఇటువంటి దుకాణాలన్ని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉండటం వల్ల ప్రమాదం జరిగినప్పుడు పక్కనున్న ఇతర వ్యాపారా సముదాయాలకు మంటలు వ్యాపించి భారీ ఆస్తి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. మరోవైపు ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే గ్యాస్ సిలెండర్లను కొనుగోలు చేసి కేజీకి ఇంత అని వసూలు గ్యాస్‌ను రీఫిల్లింగ్ చేయటం జరుగుతుంది. ఇందువల్ల ప్రభుత్వ లక్ష్యం కూడా దెబ్బతింటుంది. సంబంధిత అధికారులు ఇటువంటి గ్యాస్ రీ ఫిల్లింగ్ చేసే అక్రమాక్కులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు అండగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ...

**మండలాల్లోని చిట్టచివర గ్రామాల పొలాలకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం....**

**రైతులు అధైర్య పడొద్దు అన్నివేళలా ఆదుకుంటా అని రైతుల భుజం తట్టి ధైర్యాన్ని నింపిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ....**







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 3**

చిట్టచివరి గ్రామాల పంట పొలాలకు నిరంధించే పంట కాలువలను లాకులను పొలాల్లో దిగి పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ. రైతులకు నరేంద్ర వర్మ ఇచ్చిన ధైర్యంతో ఆనందాల వెలువలతో రైతన్నలు... సమస్య మీదైనా పరిష్కారం మాత్రం బాధ్యత నాదే అన్నట్లుగా ఈ రోజు నరేంద్ర వర్మ తీసుకున్న బాధ్యత కర్లపాలెం చుట్టుపక్క గ్రామాల రైతన్నలను ఆనందంలోకి ముంచేత్తేలా చేసింది. కర్లపాలెం మండలం కట్టావాద గ్రామ రైతులు గత ఐదు సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందులను గ్రామ రైతులు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నేరుగా కట్టావాద గ్రామ పొలాల్లో రైతులతో కలిసి పంట కాలువలను లాకులను పరిశీలించి పంట కాలువల దగ్గర ఉన్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని అలాగే చిట్ట చివరి పొలాలకు నీరు అందేలా రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులు ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అధికారులకు హెచ్చరించారు. కట్టావాద పంట కాలువ పరిశీలించి పగిలిన తూములు మరమ్మత్తులు వెంటనే చేయాలని అధికారులకు ఆదేశించారు. కట్టవాద పంట కాలువకి వచ్చే సంవత్సరం శాశ్వత పరిష్కారం చేస్తానని అన్నారు. భూమిని నమ్ముకుని వ్యవసాయమే ఊపిరిగా భావించే కట్టావాద రైతులు రాబోయే రోజుల్లో వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా కరెంటు కోత ఉండకుండా ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రైతులకు భరోసా కల్పించారు. డెల్టా చివరి భూములకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తక్షణమే తన సొంత నిధులతో మోటర్లు పెట్టి నీటిని సరఫరా చేస్తానని హామీ ఇచ్చారు. మాట ఇచ్చిన గంటల వ్యవధిలోనే మోటార్లను ఏర్పాటు చేసి సాగునీరు సరఫరా చేశారు. ఎమ్మెల్యే స్పందనకు కట్టావాద గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేస్తూ,నాయకత్వం అంటే అధికారాన్ని అనుభవించడానికి కాకుండా చిట్టచివర నివసిస్తున్న ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండటమే లక్ష్యం అన్నట్లుగా ఈరోజు నరేంద్ర వర్మ పట్ల చూపించిన బాధ్యతను ఎల్లప్పుడు బాపట్ల ప్రజానీకం నరేంద్ర వర్మ రుణపడి ఉండాల్సిందే అని రైతులు పేర్కొన్నారు.

## పోలీసుల విజయం

**- రూ.50 లక్షల విలువైన 250 మొబైల్ ఫోన్లను రికవరీ. ఎస్పీ సతీష్ కుమార్.**





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.03**

గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈరోజు (03.08.2025) జరిగిన కార్యక్రమంలో దొంగిలించబడిన మరియు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ఎస్పీ సతీష్ కుమార్, బాధితులకు స్వయంగా అందజేశారు. ఈరోజు మొత్తం రూ.50 లక్షల విలువ కలిగిన 250 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేయగా, ఇప్పటి వరకు 3115 ఫోన్లను ప్రజలకు అందజేసినట్లు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో విడదీయలేని భాగంగా మారింది. సెల్ ఫోన్ పోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు తమ ఫోన్ పోయిన వెంటనే సి ఈ ఐ ఆర్ వెబ్‌సైట్ ద్వారా లేదా 8688831574 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలి. అలాగే, నేరుగా 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలి. సెల్ ఫోన్ల పోగొట్టకానికి ప్రధాన కారణాలు. ఫోన్‌లను జేబులో నిర్లక్ష్యంగా పెట్టుకోవడం. షాపింగ్ లేదా ప్రయాణ సమయంలో ఫోన్‌ను పక్కన ఉంచి మర్చిపోవడం. పబ్లిక్ ప్రదేశాల్లో ఫోన్‌ను జాగ్రత్త లేకుండా వదిలేయడం. ఆఫీస్/పని ప్రదేశాల్లో చార్జింగ్ పెట్టి, బ్యాగుల్లో పెట్టీ పర్యవేక్షించకపోవడం సైబర్ నేరాలపై హెచ్చరిక. సెల్ ఫోన్ల ద్వారా ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నకిలీ ఫోన్ కాల్స్ ద్వారా మోసాలు జరుగుతున్నందున అలాంటి కాల్స్‌కి భయపడకుండా వెంటనే బ్లాక్ చేసి, సమీప పోలీస్ స్టేషన్ లేదా 1930 నంబర్‌కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. భినందనలు మొబైల్ ఫోన్ల రికవరీలో విశేషంగా కృషి చేసిన ఐటి కోర్ సీఐ నిషార్ భాషా , హెడ్ కానిస్టేబుల్ కిషోర్ , కానిస్టేబుళ్ళు శ్రీధర్ , మానస , హెడ్ కానిస్టేబుల్ రమేష్ మరియు కానిస్టేబుల్ కరీముల్లా ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణహిత గుంటూరు కోసం కృషి చేస్తా- కమిషనర్ పులి శ్రీనివాసులు





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.03**

గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టిన మిషన్ గ్రీన్ గుంటూరులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కీలకమని, వారు సూచనలు, సలహాలతో పర్యావరణహిత గుంటూరు కోసం కృషి చేస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మిషన్ గ్రీన్ గుంటూరుపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ హిత గుంటూరే లక్ష్యంగా గుంటూరు నగరపాలక సంస్థ మిషన్ గ్రీన్ గుంటూరు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈ సీజన్ లో దశలవారీగా 5 లక్షల మొక్కలను నాటడం ద్వారా పచ్చదనం పెంపు, పారిశుధ్య పనులలో మెరుగుదల, వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి తీసుకోవడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేదం, నగరంలోకి వచ్చే ప్రధాన మార్గాలు, జంక్షన్లు, ఐలాండ్స్, పార్క్ లు, డివైడర్లపై పచ్చదనం పెంపు వంటి చర్యలు పగడ్బందీగా తీసుకొబోతున్నామని తెలిపారు. మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా స్వచ్ఛంద సంస్థలు ప్రధానంగా హోం, క్లస్టర్ కంపోస్ట్ తయారీ, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను అందించుట వంటి అంశాల్లో సహకరించాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలు, నిషేదం కేటగిరిలోకి వచ్చే వస్తువులతో స్టిక్కర్స్ కూడా రూపొందిస్తామని తెలిపారు. స్పందించిన చెలికాని సీతారామయ్య 1000 మొక్కలు నాటి సంరక్షిస్తామని, గుడ్డ సంచులను అందిస్తామని మానవత సంస్థ ప్రతినిధులు, హోం కంపోస్ట్, క్లస్టర్ కంపోస్ట్ లపై ప్రజలకు వార్డ్ ల వారీగా అవగాహన కల్గిస్తామ్ని ఐటిసి ప్రతినిధులు కమిషనర్ కి తెలిపారు. సమావేశంలో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఎకాలజీ ప్రొటెక్షన్ సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షులు చెలికాని సీతారామయ్య, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, సెక్రెటరి కె.సతీష్, ఐటిసి ఫినిష్ మేనేజర్ నారాయణ, పర్యావరణ విద్య నోడల్ అధికారి తిరుపతిరెడ్డి, జిఎంసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సాల్మన్ మృతి బాధాకరం

**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 03**

పేదల వైద్యులు డాక్టర్ రిచరాడ్స్ సాన్ సాల్మన్ బాధాకరని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. సాల్మన్ సెంటర్ లోని ఆయన పార్థివదేహానికి ఎమ్మెల్యే, కూటమి నాయకులు ఆదివారం నివాళి అర్పించారు. చీరాల ప్రాంతంలో అనేక మంది పేద ప్రజలకు వైద్యం చేసి తన తండ్రి సాల్మన్ బాటలో ఆయన కూడా పేదల వైద్యుడిగా పేరు పొందారన్నారు. సాల్మన్ సెంటర్ గ్రామపంచాయతీ ఆఫీస్ కి భవనాన్ని కూడా ఈ వైద్యులే దానంగా ఇచ్చారని. ఆ పంచాయతీ పేరు డాక్టర్ సాల్మన్ పేరు మీద ఇప్పటికీ కొనసాగుతూ ఉన్నదని. ఇలాంటి గొప్ప వ్యక్తులు దూరం అవటం చాలా బాధాకరమైన్నారు.



## గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకట మురళి**





**పెన్ పవర్, ఆగస్టు 3, అద్దంకి**

నియోజకవర్గంలోని బల్లికురవ మండలంలో ఆదివారం జరిగిన ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్రానైట్ క్వారీలో బండరాళ్లు మీద పడడంతో ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పదహారు మంది కార్మికులు క్వారీలో పని చేస్తుండగా అకస్మాత్తుగా బండరాళ్లు కిందపడ్డాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. దీంతో ఆరుగురు కార్మికులు రాళ్ల కింద పడి నలిగిపోయారని వివరించారు. చనిపోయిన వారంతా ఒడిశాకు చెందిన వారని అధికారులు వివరించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బల్లికురవ గ్రానైట్ క్వారీ ప్రమాద బాధితులను బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నరసరావుపేట ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బల్లికురవ క్వారీ ప్రమాద క్షతగాత్రులు పరామర్శించారు. ప్రమాదంపై క్షతగాత్రులుతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వెంకట మురళి సీఎం చంద్రబాబు ఆదేశాలతో క్వారీ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు, ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని తెలిపారు. ప్రమాద సమయంలో క్వారీలో మొత్తం 16 మంది కార్మికులు పనిచేస్తున్నారని బాధితులందరూ ఒడిశా రాష్ట్రానికి చెందినవారని నిర్ధారించారు. శనివారం కురిసిన వర్షం కారణంగా క్వారీలో ఉన్న మట్టి కదలడంతో గ్రానైట్ బండలు కిందికి జారీ పడ్డాయని ప్రాథమిక నివేదిక లో తెలిసిందని తెలిపారు.ఘటన స్థలంలో నలుగురు, ఆసుపత్రికి తరలించే సమయంలో మరో ఇద్దరు కార్మికులు చనిపోయారు. మిగిలిన ఎనిమిది మంది క్షతగాత్రులకు నరసరావుపేటలో చికిత్స కొనసాగుతోందన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 14 లక్షల రూపాయలు పరిహారం ప్రభుత్వం ప్రకటించిన నిలిపారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరికీ 10 లక్షల ఆర్థిక సహాయం స్వల్ప గాయాలైనవారికి ఒక్కొక్కరికి 1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గాయపడిన వారందరికీ పూర్తిగా కోలుకునే వరకు వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. మైనింగ్ శాఖ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబాలకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మృతదేహాలను వారి ప్రదేశాలకు తరలించే విధంగా వేగంగా చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని క్వారీల్లో భద్రతా చర్యలు బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు.

## పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు అందించడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారు.

**తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తల్లులకు గర్భవతులకు వివరించాలి.**

**ఐసిడిఎస్ పిడి ఎం ఎన్ రాణి -సిడిపిఓ ప్రసన్న విశ్వనాథ**







**మచిలీపట్నం (పెన్ పవర్) ఆగస్టు 03:**

పుట్టిన బిడ్డకు తల్లిపాలు వెంటనే అందించడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ అధికారులు పేర్కొన్నారు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మొవ్వ ఐసిడిఎస్ పరిధిలోని చల్లపల్లి ఘంటసాల మొవ్వ మండలాల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు తల్లిపాల వారోత్సవాలను మొవ్వ ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎస్ రాణి జ్యోతి ప్రజ్వల గావించి ప్రారంభించారు అనంతరం అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రతిరోజు వివిధ రూపాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడంతోపాటు తల్లులకు గర్భవతులకు కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాసరావు తో పాటు ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు శనివారం చల్లపల్లి మండల పరిధిలోని చల్లపల్లి లక్ష్మీపురం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోగల అన్ని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కిషోర్ బాలికలచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలను నటించి వాటికి నీళ్లు పోసి సంరక్షించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈనెల 7 తేదీవరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లులకు గర్భవతులకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు తల్లిపాలు బిడ్డకు అందించటం ద్వారా కలుగు ఉపయోగాలను తెలపడం జరుగుతుందన్నారు బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు అందించడం ద్వారా బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటాడని తెలుపుతూ డబ్బా పాలు బిడ్డకు అందించడం మంచిది కాదు అన్నారు తల్లిపాలు అమృతం కన్నా మిన్నా అన్నారు తల్లులు గ్రామాల్లోని పిల్లల తల్లులకు గర్భవతులకు కిషోర్ బాలికలకు బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు అందించడం ద్వారా కలుగు ఉపయోగాలను వివరించడంతోపాటు బిడ్డకు తల్లిపాలు అందించేదముగా అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విశ్రాంతమ్మ ఆదిలక్ష్మి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరిన ఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా. చదలవాడ అరవిందబాబు**







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 3**

నరసరావుపేటలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా గుంటూరు రోడ్ లోని పెట్రోల్ బంక్ సమీపంగా పొలాల నుంచి వర్షపు నీరు రోడ్డుపైకి చేరడం వల్ల ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. సైడ్ కాలువలలో నుంచి డ్రైనేజీ చెత్త రోడ్డుపైకి రావడం వల్ల దుర్వాసన వ్యాపించి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సమాచారం తెలియగానే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి తక్షణమే డోజర్ పంపించాలని ఆదేశించారు. అనంతరం డోజర్ సహాయంతో రోడ్డుపై నిల్వ ఉన్న చెత్తను, వర్షపు నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా ఒక శ్రమికుడిగా మారి శానిటేషన్ పనుల్లో స్వయంగా పాల్గొని, అధికారులను పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం చేయించారు. ప్రజల బాధను తన బాధగా భావించి స్పందించడంలో డా. చదలవాడ అరవిందబాబు మరోసారి తన ప్రజానాయకత్వ ధర్మాన్ని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, టిడిపి నాయకులు వాసిరెడ్డి రవీంద్ర పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణల అభ్యున్నతికి ప్రత్యేక చట్టసభ ప్రాతినిధ్యం కార్పొరేషన్ ఏర్పాటు కోరుతూ విజయవాడకు బైక్ ర్యాలీ







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 3**

నరసరావుపేటలో విశ్వకర్మలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలనే ముఖ్య డిమాండ్లతో ఆదివారం నాడు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం నుండి విజయవాడ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ బైక్ ర్యాలీకి పల్నాడు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుతారం వాసు ఆధ్వర్యం వహించారు. ర్యాలీకి శ్రీకారం చుట్టిన నరసరావుపేట బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ, బీజేపీ రాష్ట్ర ఎస్సీ నాయకులు మేడికొండ సత్యానందబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వబ్రాహ్మణ వర్గం ఆర్థికంగా, సామాజికంగా ఎంతో వెనుకబడి ఉంది అని అన్నారు. ఈ వర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు. అలాగే రాజకీయ ప్రాతినిధ్యం లభించేలా చట్టసభలలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. విజయవాడలో ప్రభుత్వ అధికారులకు మెమోరాండం సమర్పించేందుకు వారు యాత్ర కొనసాగించనున్నారు. విశ్వకర్మలకు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలని, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఆ కార్పొరేషన్‌కి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, ఈ వర్గానికి తగిన వనరులు, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ ర్యాలీలో పల్నాడు జిల్లాకు చెందిన అనేక మండలాల నుండి వచ్చిన విశ్వబ్రాహ్మణ యువకులు, పెద్దలు ర్యాలీలో పాల్గొన్నారు.

## గ్రానైట్ క్వారీ ప్రమాదంలో కార్మికుల మృతికి సీపీఐ విచారం

**– మృతుల కుటుంబాలకు రూ.50లక్షల పరిహారం చెల్లించాలని బాపట్ల జిల్లా కార్యదర్శి డిమాండ్**



**బల్లికురవ పెన్ పవర్, ఆగష్టు 03**

బల్లికురవ సమీపంలో ఉన్న ఓ గ్రానైట్ క్వారీలో ఆదివారం జరిగిన ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రతుకు తెరువు కోసం ఒడిశా నుంచి వచ్చిన కార్మికులు అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. నీళ్లు వదిలేసి, సెలవు దినాల్లో కూడా కార్మికులతో వెట్టిచాకిరి చేయించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పని జరిగే ప్రదేశంలో మౌలిక సదుపాయాలు, రక్షణ కల్పించడంలో క్వారీ నిర్వాహకులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ యాజమాన్యం ఘోర తప్పిదమే అని ఆరోపించారు. ప్రమాదం సంభవించిన తీరుపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మృతదేహాలను వారి సొంత ప్రదేశాలకు తరలించే బాధ్యతను అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# చంద్రబాబు గట్టిగా దృష్టిపెడితే వైసీపీ అడ్రస్సే ఉండదు

**ఇంతకుముందున్న చంద్రబాబు కాదని వైసీపీ వారు గ్రహించాలి**

**ప్రజల్ని ఇబ్బంది పెడతాం...రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటామంటే చూస్తూ ఊరుకోవాలా**


**జగన్ హాయాంలో రాష్ట్రంలో పరిశ్రమలు లేవు..యువతకు ఉద్యోగాలు లేవు**

**వైసీపీ అభిమానులు కూడా తమ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలి**

**గణపవరం, కొమరవల్లిపాడు సొసైటీ ఛైర్మన్ల ప్రమాణస్వీకారంలో ప్రత్తిపాటి.**









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 03 :**

చిలకలూరిపేట : గత పాలకులు చేతగాని నిర్ణయాలతో గ్రామాలను అభివృద్ధికి దూరంచేశారని, అలాంటి వారిని ఊళ్లలోకి రాకుండా ప్రజలు తరిమికొట్టాలని, సిగ్గులేకుండా ఇంకా ప్రజల ముందుకు వచ్చి తామేదో చేసినట్టు బూటకపు మాటలు మాట్లాడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. చిలకలూరిపేట మండలం గణపవరం, కొమరవల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంస్థ సొసైటీల నూతన ఛైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. గణపవరం సొసైటీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పెంట్యాల శేషయ్యను, కొమరవల్లిపాడు సొసైటీ ఛైర్మన్ కోడె హనుమంతురావులను ప్రత్యేకంగా అభినందించి ప్రత్తిపాటి సన్మానించారు. అనంతరం బహిరంగ సభలో గ్రామస్తులు.. సొసైటీ కార్యవర్గ సభ్యులు, రైతుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**వైసీపీనేతలు బ్యాంకుల్ని కూడా మోసగించి ప్రజలసొమ్ము కాజేశారు**

గత ఐదేళ్లు వైసీపీ నేతలు ప్రజలకు ఉపయోగపడే బ్యాంకుల్ని కూడా మోసగించి, ప్రజల సొమ్ము కాజేశారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ చేసిన తప్పులు, మోసాలు.. ఆయన పార్టీ నేతల దుర్మార్గాల వల్ల జరిగిన నష్టం ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్రైవేట్ బ్యాంకులు బయట సంస్థలని... కోఆపరేటివ్ బ్యాంకులు సొంతింటి లాంటివని .. అలాంటి సహకార సొసైటీల సేవల్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కొమరవల్లిపాడు సొసైటీలో 29వేలకు పైగా సభ్యులున్నారని, 7కోట్లకు పైగా పంటరుణాలు మంజూరుచేశారని, రూ.12కోట్లవరకు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. నూతన బ్యాంక్ భవనం నిర్మించేవరకు, ప్రస్తుతం ఉన్న అద్దెభవనాన్నే సొసైటీ కార్యవర్గం వినియోగించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి గతంలో ఉన్న చంద్రబాబుకాదని, వైసీపీ నేతలు గ్రహించాలి జగన్ అరాచకాలను, కుట్ర రాజకీయాలను సహించే స్థితిలో కూటమిప్రభుత్వం లేదన్న ప్రత్తిపాటి. చంద్రబాబు వైసీపీదుర్మార్గాలను ఉపేక్షించరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. వైసీపీ నేతలు, ఆ పార్టీ సానుభూతిపరులు ఇప్పటికీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి మందబుద్ధికి నిదర్శనమన్నారు. చంద్రబాబు గతంలో ఉన్న నాయకుడు కాదని, వైసీపీ వారిని ఎక్కడపెట్టాలో ఆయనకు బాగా తెలుసునని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 2024లో నూతన చంద్రబాబునాయుడు పరిపాలన చేస్తున్నారని, ఆయన తలుచుకుంటే వైసీపీ అడ్రస్సే గల్లంతు అవుతుందన్నారు. సూపర్ 6 పథకాలు అమలైతేనే వైసీపీ కనుమరుగు అవుంతుందన్నారు.

**తమ బిడ్డల భవిష్యత్ కోసం వైసీపీ సానుభూతిపరులు చంద్రబాబు నాయకత్వాన్నే బలపరచాలి**

వైసీపీ నేతలు తమ స్వార్థం కోసం.. అధికారం కోసం కొన్ని గ్రామాల్ని గతంలో నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలో విలీనం చేశారని, దాంతో ఆయా గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని ప్రత్తిపాటి చెప్పారు. అటు మున్సిపల్ నిధులు లేక, ఇటు పంచాయతీ నిధులు రాక సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల బాగోగులు, వారి సమస్యలు పట్టించుకోని వారిని ప్రజలు ఇంకా ఆదరించడం సిగ్గుచేటన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్ని తిరిగి పంచాయతీలుగా కొనసాగేలా చర్యలు తీసుకుందన్నారు. గణపవరంలో ప్రతినెలా కోటిరూపాయలు వరకు పింఛన్లే అందిస్తున్నామన్నారు. అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం సాయం ఎంతోమందికి అందిందన్నారు. ప్రభుత్వ పథకాలు అనుభవించేవారంతా పార్టీలకు అతీతంగా మంచిచేసేవారికి మద్ధతు ఇవ్వాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. పనిచేసే నాయకుడిని మోసంచేస్తే రాష్ట్రానికి, మీ బిడ్డల భవిష్యత్ కే నష్టమనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్ అధికారంలో ఉన్నంతకాలం రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేక తలవంచుకొని బతికారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే నిరుద్యోగ యువతకు తమ భవిష్యత్ పై నమ్మకం ఏర్పడిందన్నారు. వైసీపీ సానుభూతిపరులు కూడా తమ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని ప్రత్తిపాటి హితవుపలికారు.

ఎంపీ కృష్ణదేవరాయలు, ఐఏఎస్ కృష్ణతేజ సహకారం మరువలేనిది..

నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు మంచి ఆలోచనలున్న గొప్ప నాయకుడన్న ప్రత్తిపాటి, అలాంటి నాయకుడు మనకు ఎంపీగా ఉండటం నిజంగా ప్రజలకు మంచిదన్నారు. దురాలోచన కలిగిన నాయకులు దోచుకుందామనుకునేవారితో ఎంత నష్టపోయామో ఇప్పటికైనా ప్రజలు ఆలోచించకుంటే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఐఏఎస్ కృష్ణతేజ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, బీజేపీ నాయకులు జయరామి రెడ్డి, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, సొసైటీ ఛైర్మన్లు నల్లమోతు హరిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు వీర రెడ్డి , అంబటి సొంబాబు, మద్దుమలా రవి, కెల్లంపల్లి ఆచయ్య, వలేటి హిమవంతరావు, జాన్ పాల్, గాలి బుచ్చయ్య , లీలా కృష్ణ, డైరెక్టర్ పూర్ణే హనుమంతరావు, యమర్తి ధర్మారావు, కోడె మణి, బొప్పుడి చంద్ర, గంజి శ్రీనివాసరావు, గొట్టిపాటి బాబు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ...

**మండలాల్లోని చిట్టచివర గ్రామాల పొలాలకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం....**

**రైతులు అధైర్య పడొద్దు అన్నివేళలా ఆదుకుంటా అని రైతుల భుజం తట్టి ధైర్యాన్ని నింపిన నరేంద్ర వర్మ....**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 3:**

చిట్టచివరి గ్రామాల పంట పొలాలకు నిరంధించే పంట కాలువలను లాకులను పొలాల్లో దిగి పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ... రైతులకు నరేంద్ర వర్మ ఇచ్చిన ధైర్యంతో ఆనందాల వెలువలతో రైతన్నలు... వ్యవసాయ నూతన కమిటీ మెంబర్ మార్పు పద్మారావు.. బాపట్ల నియోజకవర్గ కర్లపాలెం మండలం పేరడీ కట్టవాది గ్రామాల్లో ఆదివారం నూతన వ్యవసాయ సహకార సంఘం ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పాల్గొని నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు అభినందించి రైతుల పట్ల తీసుకోవాల్సిన బాధ్యత ను కమిటీ సభ్యుల కు తెలియజేశారు. నూతన వ్యవసాయ సంఘ ప్రమాణ స్వీకారం చేసిన మెంబర్ మార్పు పద్మారావు మాట్లాడుతూ.... సమస్య మీదైనా పరిష్కారం మాత్రం బాధ్యత నాదే అన్నట్లుగా ఈరోజు నరేంద్ర వర్మ తీసుకున్న బాధ్యత కర్లపాలెం చుట్టుపక్క గ్రామాల రైతన్నలను ఆనందాల లోకి ముంచేత్తేలా చేసింది. కట్టవాద గ్రామ రైతులు గత ఐదు సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందులను గ్రామ ప్రజల తరపున నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ మెంబర్ మార్పు పద్మారావు స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నేరుగా కట్టవాద గ్రామ పొలాల్లో పర్యటించారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అధికారులకు హెచ్చరించారు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజున కట్టవాద గ్రామం పై మార్పు పద్మారావు ఉన్నటువంటి ప్రజల పట్ల బాధ్యతను ఉన్న కష్టాలను ఎమ్మెల్యేకు అన్ని విధాలుగా చర్చించగా ప్రజలతో కలిసి గ్రామ పొలాల్లో పర్యటించి పంట కాలువలను లాకులను పరిశీలించి పంట కాలువల దగ్గర ఉన్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని అలాగే చిట్ట చివరి పొలాలకు రెండు పంటలకు నీరు అందేలా రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులు ఆదేశించారు. భూమిని నమ్ముకుని వ్యవసాయమే ఊపిరిగా భావించే కట్టవాద రైతులు రాబోయే రోజుల్లో వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా కరెంటు కోత ఉండకుండా ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రైతులకు భరోసా కల్పించారు. ఎమ్మెల్యే స్పందనకు కట్టవాడ గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేస్తూ, నాయకత్వం అంటే అధికారాన్ని అనుభవించడానికి కాకుండా చిట్టచివర నివసిస్తున్న ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండటమే లక్ష్యం అన్నట్లుగా ఈరోజు నరేంద్ర వర్మ పట్ల చూపించిన బాధ్యతను ఎల్లప్పుడు బాపట్ల ప్రజానీకం నరేంద్ర వర్మ రుణపడి ఉండాల్సిందే అని రైతులు అన్నారు.

## క్వారీ ఘటనలో ఆరుగురు కూలీలు మృతి చెందడం బాధాకరం : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 03 :**



చిలకలూరిపేట : బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీ ప్రమాద ఘటనలో ఆరుగురు కూలీలు మృతిచెందడం బాధాకరం. గ్రావెల్ క్వారీలో మట్టిచరియలు విరిగిపడి అక్కడ పనిచేసే కూలీలు దుర్మరణం చెందారన్న వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతుల కుటుంబాలను క్వారీ యాజమాన్యం తగిన విధంగా ఆదుకోవాలి. గాయపడిన వారికి మెరుగైన వైద్యచికిత్స అందించాలి. పొట్టకూటికోసం ఒడిశా నుంచి వచ్చిన వారు, ఇక్కడ పనిచేస్తూ మరణించడం నిజంగా విచారించాల్సిన విషయం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. క్వారీ యాజమాన్యం భవిష్యత్ లో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే ఇటువంటి ఘటనలు పునరావృతం కావు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో సూచించారు.

## పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**చీరాల,పెన్ పవర్,ఆగస్ట్ 03**

చీరాల మండలంలోని కీర్తివారిపాలెం గ్రామంలో పోలేరమ్మ తల్లి కొలుపులు ఆదివారం వైభవంగా జరిగాయి. నుంచి అమ్మవారికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పొంగళ్ళు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



